భారతీయ జనతా పార్టీ - తెలంగాణ
BHARATIYA JANATA PARTY
Telangana
www.bjptelangana.org

Dr. Shyamaprasad Mukherjee Bhavan
Opp: Exhibition Grounds
Nampally, Hyderabad -500 001.
✆:040-24653311, 24653535
Fax: 040-24653929
e mail:**bjptgonline@gmail.com**

తేది: 17.09.2018

# పత్రికా ప్రకటన

**తెలంగాణ ప్రజలకు తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు**

తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్ జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ కార్యదర్శి శ్రీ సత్య కుమార్, పార్లమెంట్ సభ్యులు & కేంద్ర మాజీ మంత్రి శ్రీ బండారు దత్తాత్రేయ, శ్రీ జి.కిషన్ రెడ్డి, బిజెపి శాసనమండలి నాయకులు శ్రీ ఎన్. రాంచందర్ రావు, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు శ్రీ పేరాల శేఖర్ రావు, జాతీయ నాయకులు శ్రీ నల్లు ఇంద్రసేనారెడ్డి, మాజీ శాసనసభ్యులు శ్రీ బద్దం బాల్ రెడ్డి, శ్రీ మేచినేని కిషన్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు శ్రీ చింతా సాంబమూర్తి, శ్రీ జి. ప్రేమేందర్ రెడ్డి, శ్రీ మంత్రి శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి గోనెల నిర్మల, తెలంగాణ విమోచన కమిటీ చైర్మన్ శ్రీ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, తెలంగాణ విమోచన కమిటీ కన్వీనర్ శ్రీ సిహెచ్. స్వామి గౌడ్, మైనారిటీ మోర్చా జాతీయ ఉపాధ్యక్షులు శ్రీ లాయక్ అలీ, బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి ఆకుల విజయ, ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బిక్కునాథ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డా॥ కె. లక్ష్మన్ ప్రసంగిస్తూ..... తెలంగాణలోని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ఆయా పార్టీల కార్యాలయాల్లో, వివిధ ప్రాంతాలలో జాతీయ జెండాలను ఎగురవేసి తెలంగాణ విమోచన దినోత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నారు. కానీ అధికారంలో ఉన్న టీఆర్ఎస్ పార్టీ మాత్రం విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించేది లేదని చెప్పడం తెలంగాణ సమాజాన్ని అవమానపరచడమే అవుతుంది. నిజాం కబంధ హస్తాల్లో కూరుకుపోయిన తెలంగాణ ప్రాంతానికి విమోచన జరిగిన రోజు. నిజాం ప్రభుత్వంలో రజాకార్లు ఏ విధంగా తెలంగాణ ప్రాంతంలోని ప్రజలపై అనేక దాష్టీకాలకు, అరాచకాలకు, దౌర్జన్యాలకు మహిళలపై అత్యాచారాలకు పాల్పడిన విషయాన్ని తెలంగాణ ప్రజలు ఎన్నటికీ మరచిపోరు. ఆదివాసి కొమరం భీమ్, చాకలి ఐలమ్మ, షోయబుల్లాఖాన్, షేక్ బందగి, దొడ్డి కొమరయ్య లాంటి అనేకమంది నిజాం అరాచకాలపై పోరాటం చేసి, నిజాం మెడలు వంచారు.

కుల, మతాలకు అతీతంగా జాతీయ వాదులు నిజాం బానిస సంకెళ్ల నుండి విమోచన పొందాలని పోరాటం చేశారు. నిజాంపై వేలాదిమంది వీరోచిత పోరాటంచేసి ఆహుతి అయ్యారు. బలిదానాలు, వీరోచిత పోరాటాలతోపాటు, సర్దార్ వల్లభాయ్ పటేల్ పోలీస్ యాక్షన్ ద్వారా తెలంగాణ ప్రాంతానికి విమోచన జరిగింది. చరిత్రను కాలగర్భంలో కలిపే విధంగా ఉమ్మడి రాష్ట్రంలో, తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా ఈ పాలకులు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకుండా ఎంఐఎం ఒత్తిడికి లొంగడాన్ని తెలంగాణ ప్రజలు ఇంకా సహించరు.

నాటి తెలంగాణ యోధులను స్వతంత్ర సమరయోధుల బలిదానాలను పాఠ్యపుస్తకాలలో ముద్రించి భావితరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జలియన్ వాలాబాగ్ ఘటనలను తలపించే సంఘటనలు తెలంగాణ ప్రాంతంలో అనేకం జరిగాయి. అందులో పరకాల, బైరాన్‌పల్లి ఒక ఉదాహరణ మాత్రమే. ఏ ఊరి చరిత్ర విన్నా నిజాం అరాచకాలను ప్రజలు కథలు కథలుగా చెప్పుకుంటారు. "బండెనుక బండికట్టీ పదహారు బండ్లుకట్టి ఏ బండ్లో వస్తవ్ కొడుకో– నైజాం సర్కారోడా; నీ ఘోరి కడతాం... నిజాం సర్కరోడా.." అని కత్తులు, బరిశెలతో ప్రజలు నాడు యాదగిరి పాడిన పాటను పాడుకుంటూ గ్రామాలలో ఉన్న ప్రజలు తరలి వచ్చి పోరాటం చేశారు.

**భారతీయ జనతా పార్టీ - తెలంగాణ**
**BHARATIYA JANATA PARTY**
**Telangana**
www.bjptelangana.org

Dr. Shyamaprasad Mukherjee Bhavan
Opp: Exhibition Grounds
Nampally, Hyderabad -500 001.
✆:040-24653311, 24653535
Fax: 040-24653929
e mail:**bjptgonline@gmail.com**

నాటి పోరాటాలను వెలుగులోకి రాకుండా కుట్రపూరితంగా గత ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించకపోవడమే కాకుండా పాఠ్యాంశాల్లో కూడా చేర్చలేదు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో కూడా అధికారికంగా నిర్వహించకపోవడం, అదీ కాకుండా ఉత్సవాలను నిర్వహించేది లేదని చెప్పడం అమరులను అవమానపరచడమే అవుతుంది. తెలంగాణ ఆత్మగౌరవ దినోత్సవాన్ని సైతం జరుపుకోలేని దుస్థితికి కారణం టిఆర్ఎస్ పార్టీ; దాని అధినేత కేసీఆర్ అనుసరిస్తున్న ద్వంద్వ నీతే కారణం. ఉద్యమ సమయంలో ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న తెలంగాణ ప్రాంతం ప్రజాప్రతినిధులకు చీము నెత్తురు ఉంటే ఆత్మ గౌరవం లేకుండా ఆ పార్టీలలో ఉండడం కంటే బయటికి రండి అని చెప్పిన కెసిఆర్, నేడు అదే విధానాన్ని కొనసాగించడం సిగ్గుచేటు. తెలంగాణ ప్రాంత ప్రజలు టీఆర్ఎస్ పార్టీకి కెసిఆర్‌కు తగిన గుణపాఠం చెప్పడం ఖాయం.

రజాకార్ల వారసత్వంతో కొనసాగుతున్న ఎంఐఎం పార్టీకి ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతూ అధికారికంగా నిర్వహించడం లేదు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ముస్లిం మతానికి ముడి పెట్టడం సరైంది కాదు. త్యాగాలతో, బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణ ప్రాంతాన్ని కెసిఆర్ కుటుంబం అధికారం అనుభవిస్తూ, చరిత్రను వక్రీకరించే ప్రయత్నం మానుకోవాలి. భారతీయ జనతా పార్టీని 'జూటా పార్టీ' అని టిఆర్ఎస్ మాట్లాడడం సిగ్గుచేటని, తెలంగాణ ప్రజలు నాలుగున్నర సంవత్సరాల టిఆర్ఎస్ పాలన "తెలంగాణ రాబందుల సమితి"గా మారిందని భావిస్తున్నారు. కాంగ్రెస్ టిడిపి టిఆర్ఎస్ మూడు పార్టీలు కూడా తెలంగాణ ప్రజల గౌరవ సంబంధించిన తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించక పోవడం, మాయ మాటలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలను తెలంగాణ ప్రజలు తిప్పి కొడతారు. ప్రపంచ దేశాలకు పోరాట పటిమ తెలియజెప్పే గొప్ప చరిత్రను వెలుగులోకి తీసుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు భావిస్తున్నారు. అమరవీరుల చరిత్రను ప్రజలకు, భావితరాలకు చెప్పాల్సిన అవసరం ఉంది. నిజాం నిరంకుశ చరిత్రను, పోరాట వీరుల గాథలను వెలుగులోకి తీసుకువచ్చే దమ్ము ధైర్యం బిజెపికి మాత్రమే ఉంది.

పల్లె పల్లెలో, గ్రామ గ్రామాన సంకల్పం తీసుకొని జాతీయ పతాకాలను రెపరెపలాడించి మజ్లిస్ పార్టీ గుండెల్లో రైలు పరిగెత్తేలా; ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్న కాంగ్రెస్, తెలుగుదేశం, టిఆర్ఎస్ పార్టీల వైఖరిని ఎండగట్టాలని కార్యకర్తలను కోరుతున్నాను. ప్రజలు బిజెపికి మద్దతు ఇవ్వాలని, మాతో కలిసి రావాలని కోరుతున్నాం. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బిజెపిని సమర్థించాలని; ఓటుబ్యాంకు రాజకీయాలను తిప్పికొట్టాలని పిలుపు నిస్తున్నాం.

భారత ప్రధాని శ్రీ నరేంద్రమోడీ జన్మదినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో డా॥ కె.లక్ష్మణ్ రాష్ట్ర శాఖ తరపున కేక్‌కోసి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు

**కార్యాలయ కార్యదర్శి**